


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
మంగళవారం, 15 జూలై 2025
పేజీలు 12


# హద్దులేని.. మద్యపుటేరులు!

- అధిక ధరలతో మందు బాబుల జేబుకి చిల్లు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ
- నిబంధనల విరుద్ధంగా పర్మిట్ రూములు, పలుచోట్ల బెల్ట్ షాపులు
- పలు షాపుల్లో 24 గంటలు మద్యం విక్రయాలు
- సిండికేట్‌గా మారిన పలువురు మద్యం వ్యాపారులు
- ముఖ్య నేత మౌనం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు
- ఇది సింగనమలలో పలు చోట్ల మద్యం షాపుల బరితెగింపు




**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ :** వేళ లేదు పాళ లేదు. హద్దు పొద్దు లేకుండా అధిక ధరలతో మద్యపు టేరులు పారిస్తున్నారు. మందు బాబుల జోబికి చిల్లు పడుతున్న, నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు, పలుచోట్ల బెల్టు షాపులతో 24 గంటలు పలువురు సిండికేట్‌గా ఏర్పడి మద్యం విక్రయిస్తున్న ఎక్సైజ్ శాఖ చోద్యం, ముఖ్య నేత మౌనం పై ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటూ పలువురు కూటమినేతలే పెదవి విరుస్తున్నారు. ఇదంతా ఎక్కడో కాదు కరువు జిల్లా అనంతలో అందులోనూ దళిత నియోజకవర్గంగా రిజర్వు రాజకీయ గుర్తింపు పొందిన సింగనమలలోనే పలు మద్యం షాపుల బరితెగింపు వ్యవహారం.

**ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం అమ్మకాలను ప్రైవేటుకు అప్పగించేశారు. దీంతో కొందరు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి వారు నిర్ణయించిందే ధర, 24 గంటలు ఎనీ టైం మందు అన్నట్లుగా యదేచ్ఛగా పర్మిట్ రూములు, వారి కబంధహస్తాలు కనుసనల్లోనే పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలు కొత్త మద్యం పాలసీ అంటూనే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరగాల్సి ఉండగా రాత్రి 12 గంటలైనా పలుచోట్ల షాపులు తెరుస్తూ ఉన్నారు . మరికొన్ని చోట్ల అయితే ఏకంగా

మిగతా 4లో

## శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల



- ప్రభుత్వం నుంచి ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్‌లో డబ్బులు జమ
- కార్మికులు మంగళవారం నుంచి విధుల్లోకి రావాలి..
- విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, మేజర్ న్యూస్** : శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందన్నారు. వేతనాలు లేకపోవడం వల్ల ఏప్రిల్ 6వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు %ు% పిఎఫ్ చెల్లింపు కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా డబ్బులు విడుదలకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ శివారెడ్డి అకౌంట్లోకి

మిగతా 2లో

## తొలి ఏడాదిలోనే 90 శాతం హామీలను అమలు చేశాం

- ఆలమూరులో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే సూపర్ సిక్స్ ప్రధాన హామీలను నెరవేర్చామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాలు స్తూ, పూల వర్షంతో గ్రామంలోకి స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిం చారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అన్ని చోట్ల ప్రజలు తమకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు అందుతున్నాయన్నారు. అయితే గ్రామంలో కొందరు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామని.. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారన్నారు. తొలి ఏడాదిలోనే రోడ్లు, డ్రైనేజీలు రికార్డు స్థాయిలో నిర్మించామన్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలోనే చేపడుతామన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని.. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, కూలీల ఆకలి తీరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, టిడిపి మండల నాయకులు పాముఱాయి రఘు, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, సాయిధర నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం చేనేత పట్టు చీరకు జాతీయ గుర్తింపు..

**"ఒక జిల్లా ఒక ఉత్పత్తి" 2024 అవార్డును అందుకున్న మంత్రి సవిత, కలెక్టర్ టిఎస్ చేతన్..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: భారత దేశ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం చేనేత పట్టు చీర 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" కార్యక్రమం క్రింద ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపికైంది. ఈ గౌరవం ధర్మవరం పట్టు చీరల ప్రత్యేకతను, నైపుణ్య సంపదను దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపుచేసే దిశగా కీలకంగా మారనుంది. సోమవారం న్యూ ఢిల్లీ భారత్ మండపంలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత పరిశ్రమల శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఈ అవార్డులు వాణిజ్య రంగానికే కాకుండా, స్థానిక పరిశ్రమలకు విశేష ప్రోత్సాహం కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే కాకుండా, భారతదేశ భవిష్యత్తుకు ఒక సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్‌కు లభించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అని మంత్రి తెలిపారు. ఈ ఏడాది %ాణుూ% అవార్డుకు ధర్మవరం చేనేత పట్టు చీరలతో పాటు, కాకినాడ జిల్లా పెద్దాపురం శిల్క్, బాపట్ల జిల్లా చీరాల శిల్క్ చీరలు, తిరుపతి జిల్లా వెంకటగిరి చీరలు కూడా ఎంపికయ్యాయని, ఈ ఎంపిక ద్వారా రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తుల విలువ మరింతగా పెరిగే అవకాశం కలుగుతుందన్నారు. రూ.35 కోట్లతో ధర్మవరం మెగా హ్యాండ్లూమ్స్ క్లస్టర్ ఏర్పాటుకు డెవలప్మెంట్ కమీషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్, న్యూ ఢిల్లీ వారికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలో ఇది ఏర్పాటు కానుందన్నారు.

జిల్లా కలెక్టర్ ట్ఎస్ చేతన్

మిగతా 4లో

## సమ్మె చేస్తున్న కార్మికులను మున్సిపల్ కమిషనర్ బెదిరించడం తగదు

**- డిమాండ్లు పరిష్కరించకపోతే చలో విజయవాడకు పిలుపునిస్తాం**

**- ఏపీ మున్సిపల్ డబ్ల్యుఏఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రెండోరోజు నిరవధిక సమ్మె చేస్తున్న సీఐటీయూ అనుబంధ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను సమ్మె విరమింపజేసి, తక్షణమే విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాల నుండి తొలగిస్తానంటూ మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి బెదిరించడం తగదని ఏపీ మున్సిపల్ డబ్ల్యుఈఎఫ్ ( వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్) జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు ఆక్షేపించారు. రెండోరోజు సమ్మె కొనసాగింపు లో భాగంగా సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మల్లికార్జున ఆధ్వరంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మీకులు చేపట్టిన వంటా వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందే వంట చేసి, బయటే భోజనం చేశారు. మున్సిపల్ ఇంజనీర్ కార్మీకుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే ఈనెల 17న ఛలో విజయవాడకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు, మైలారి, ఇస్మాయిల్, శీన, బనప్ప, ఓబన్న, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజ



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెం దిన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో ఆషాడ మాసం సోమవారం సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను వారికి అందజేసి ఆశీర్వదించారు.

## చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం



పరిగి మేజర్ న్యూస్:ఏడాది పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి ప్రజాదరణ లభిస్తోందని పరిగి మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోహనుమయ్య బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి నాగరాజ్ చంద్రశేఖర్ మనూర్ శీనా మాజీ జడ్పిటిసి సూరి నాగభూషణ విట్టపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి

**- ప్రిన్సిపాల్ మురళీధర్ వెల్లడి**

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని శ్రీకంఠపురం ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ తరగతులు కు( ఐటిఐ) రెండో విడత దరఖాస్తులు సమర్పించు కోవచ్చని ప్రిన్సిపల్ జి.మురళీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫెయిల్ అయినవారు లేదా పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలురు,బాలికలు ఐటిఐ కోర్సు కు అర్హులు అన్నారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ , మోటర్ మెకానిక్, సివిల్, కోప, డీజిల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.అర్హులైన వారు ఈనెల 15 నుండి 20 తేదీ వరకు దరఖాస్తుల సమర్పించవచ్చు అన్నారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 22 న మధ్యాహ్నం 1 గంటకు ఐటిఐ కళాశాల వద్దకు విచ్చేసి సర్టిఫికెట్ లు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.అర్హత పొందిన వారికి ఈనెల 24 న దరఖాస్తు చేసు కున్న బాల, బాలికల అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కింద

# రూ.3.83 కోట్ల నిధులు విడుదల

**మొదటి పేజీ తరువాయి**

సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా డబ్బులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేయడం జరిగిందని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం, రాయదుర్గం బ్రాంచ్ లకు సంబంధించి మార్చి వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 2023- 24 సంబంధించి ఎస్ఆర్ ఇన్ ఫ్రా వారు కార్మికులకు 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పీఎఫ్ బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు.

- ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలని, కార్మికులు విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొంతమంది కార్మికుల విధుల్లోకి వచ్చారని, మరికొంతమంది విధుల్లోకి రాలేదని, కార్మికులు విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కింద ముగ్గురు కాంట్రాక్టర్లకు 16 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, కార్యాలయం ఎస్ఈ పిపి రామారావు పాల్గొన్నారు.

## చంద్రబాబు హామీలకు షూరిటీ లేదు.. మోసాలే గ్యారెంటీ..




నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలకు షూరిటీ లేదు మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మక్బూల్ ఆమ్మద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సోమ వారం మండలంలోని శివాలయం కమ్యూనిటీ హాల్ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి అధ్యక్షతన మండల స్థాయి రీకా లింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మండల, గ్రామ నాయ కుల తో కలసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తు న్నారని ఆరోపించారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెం డర్ విడుదల చేయ కుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లిం కుండా యువతను దగా చేశారని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్విత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. గ్రామ గ్రామా నికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వ హించి మండలాన్ని ఆదర్శంగా నిలపాల న్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు క్యూఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని వివరిం చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు తిరుమల నాయుడు,భయా రెడ్డి, అల్లా బకాష్ , మల్లికార్జునరెడ్డి, వెంకటేష్, జయరాం రెడ్డి,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురం రిజిస్ట్రార్ రమణరావు మాయాజాలం

# తాడిపత్రి స్థలం అనంతపురంలో రిజిస్ట్రేషన్

**- అనంతపురం రామ్‌నగర్ రిజిస్ట్రార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు**

**- తాడిపత్రి వృద్ధురాలు లక్ష్మీదేవికి చెందిన ఐదు సెంట్లుస్థలం, లక్ష్మీదేవి (70)మరణించినట్లుగా డెత్ సర్టిఫికెట్‌తో 5 సెంట్లు స్థలం స్వాహా - పూర్తి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ హామీ**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా తాడిపత్రి కి చెందిన లక్ష్మీదేవికి ఐదు సెంట్ల స్థలం ఉంది అయితే తన స్థలాన్ని వేరొకరికి తాను చనిపోయినట్లుగా డెత్ సర్టిఫికెట్ సృష్టించి తనకు అన్యాయం చేశారని లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేసింది తన సొంత స్థలాన్ని వేరొకరికి రిజిస్టర్ చేసిన రమనరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఇంకా బతికే ఉన్నానని తన జీవనానికి ఆ స్థలమే ఆధారమని లక్ష్మీదేవి కన్నీటి పర్యంతం మైంది. నేడు జిల్లా ఎస్పీ జగదీశ్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని స్పందన లో తెలియజేసింది. తను నడవలేని స్థితిలో ఉన్నానని తనను అన్యాయంగా తన స్థలాన్ని కాజేయడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేసింది గతంలో చాలాసార్లు అధికారుల వద్దకు వెళ్లాలని ఎవరు పట్టించుకోలేదని లక్ష్మీదేవి తెలియజేసింది తనకు జరిగిన అన్యాయాన్ని ఇంకొకరికి జరగకుండా చూడాలని వాపోయింది. తన స్థలం తాడిపత్రిలో ఉంటే రమణ రావు రిజిస్టర్ అనంతపురంలో రిజిస్టర్ చేశారని కనీసం విచారణ కూడా చేయకుండా తన స్థలాన్ని వేరొకరిపై రిజిస్టర్ చేయడం చాలా అన్యాయమని లక్ష్మీదేవి వాపోయింది.

## ఘనంగా ఏపీ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ - 2025 ముగింపు వేడుక




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలోని గిరిజన భవన్ ఇండోర్ హాల్, బైరాగిపట్టె వద్ద జూలై 12, 13వ తేదీలలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్ 2025 పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏపీ గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఏ.జి.రత్న రాణి, ఏపీ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఎన్. శ్యామల, జాయింట్ సెక్రెటరీ ఆర్కే రమేష్, హిందూపురానికి చెందిన రెజ్లింగ్ కోచ్ ఎం చరణ్ రాజు, రిఫరీ ఉషామా ఖాన్ లకు ఘనంగా దృశ్యాలవా మెమెంటులతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా చరణ్ రాజు, రిఫరీ ఉషామాఖాన్ ఏపీ గ్రాప్లింగ్ రెజ్లింగ్ రాష్ట్ర కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆడ మగ ఇద్దరూ సమానమన్న భావన ప్రతి తల్లిదండ్రులు కలిగి ఉండాలనిన వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎండి షఫీ మహిళలకు గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది తల్లిదండ్రులు అబ్బాయిల మీద మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, కడుపులో ఉన్నది ఆడ శిశువు అయితే అబార్షన్ లకు పాల్పడుతున్నారని ఇలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వారికి వివరించారు. పిల్లలు పెళ్లికి తొందరపడకుండా చదువు పై దృష్టి సారించాలని, ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశాలు, గర్భవతులు, మహిళలు పాల్గొన్నారు.

## ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని మధుశ్రీ



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తలారి మధుశ్రీ రెండవ విడుతలో ఒంగోలు ట్రిపుల్ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. టి. మధుశ్రీ 2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 569/600 మార్కుల సాధించి మండల సెకండ్ టాపర్ గా నిలిచింది. అయితే ఆదివారం రెండవ విడత ట్రిపుల్ఐటీ కు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో ట్రిపుల్ ఐటీ ఒంగోలుకు ఎంపికయ్యింది. ఇంటర్ విద్యతోపాటు బీటెక్ కలిపి ఆరేళ్లపాటు విద్యను అభ్యసిస్తుందన్నారు. ట్రిపుల్ ఐటీ కు ఎంపికైన టి మధుశ్రీ ని డివైఈఓ మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు అభినందించారు.

## కేజీబీవీ పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థులకు వైద్యశాల అధికారులు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు శరీరంపై స్పర్శ లేని రాగిరంగు గల మచ్చలు ఉంటే అలాగే చేతుల్లో కాళ్లలో బలహీనత ఉన్న చేవి పైన బుడిపేలు ఉన్న చర్మం పై బుడిపేలు ఉన్న అవి కుష్టిగా వ్యాధి గా అనుమానించవచ్చు అని అన్నారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, ఫైలేరియా వ్యాధులను కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థుల పరిశీలించగా కుష్టు వ్యాధి ఎవరికి ఎలాంటి లక్షణాలు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ నీలకంఠ, డి ఎం ఓ నారాయణ స్వామి, మేల్ ఆరోగ్య కార్యకర్త గోవిందరాజులు, కేజీబీవీ ఎస్ఓ నగరత్న బాయి వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాల్యంలో సుపరి పాలన తొలి అడుగు



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని మల్యం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం మల్యం టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పడిందా అని అడుగుతూ మహిళలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీజేపీ జనసేన నాయకులు ప్రభాకర్, శరవన గౌడ్, అశోక్ గౌడ్ గాజుల విజయ్,పాటిల్ మహేష్ గౌడ్, చిన్న మాబు, కురుబ వండ్ర, గురుస్వామి, నగేష్, ఆది, యల్లప్ప, వన్నూరుస్వామి, మరెన్న, వన్నప్ప, డీలర్ స్వామి, బోయ వండ్ర తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

-బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు సాదర స్వాగతం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రేణుమాకుల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పలువురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమని, వారు పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడంలో వారి కృషి ప్రశంసనీయమని ఉన్నత పాఠశాల పూర్వ సీనియర్ ఉపాధ్యాయులు ఎం నాగరాజు అన్నారు. ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను పూర్వ సీనియర్ ఉపాధ్యాయులు ఎం నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న మ్యాథ్స్ అసిస్టెంట్ గాయత్రి, ఎస్ జి టీచర్ మురళి, పదోన్నతి తీసుకున్న బయాలజీ సైన్స్ అసిస్టెంట్ ఉషారాణి, ఎం టి ఎస్ ఆదిలక్ష్మి, మునుపటి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంజప్ప లను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, వారికి వీడ్కోలు పలికారు. అదేవిధంగా బదిలీపై కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు సాకే భాస్కర్ ఎస్ ఏ ( బిఎస్ ) కె. దావుద్ ఎస్. ఏ ( ఎం ) లక్ష్మన్న ఎస్ ఏ ( ఇంగ్లీష్ ) సమయ బేగం ఎస్.ఏ ( పిఎస్ ) పిఎస్ హెచ్ఎం వసంతమ్మ, ఎస్ జి టి లు వరలక్ష్మి, అనసూయ దేవి వీరందరికీ పూర్వ ఉపాధ్యాయులు ఎం నాగరాజు, గౌరీ శంకర్, సునీత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి స్వాగతం పలికారు. పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయురాలు ఉషారాణి ప్రతి విద్యార్థికి బహుమతులు అందజేశారు. క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఉపాధ్యాయురాలు ఉషారాణి ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఫిట్ నెస్ లేని బస్సులను నడుపుతున్న

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో కండిషన్ లేకుండా నడుపుతున్న బస్సులను సీజ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను స్కూలుకు కళాశాలకు తీసుకురావడానికి బస్సులు ఏర్పాటు చేసుకుని బస్సుల కండిషన్ సరిగా లేకపోయినా కూడా అలానే నడుపుతున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న కూడేరు మండలంలోని సంగమేశ్వర స్కూల్ కు సంబంధించిన బస్సు కండిషన్ సరిగ్గా లేక గత శుక్రవారం ఉదయం విద్యార్థులను ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా బస్సు స్టీరింగ్ విరిగిపోయి దారి పక్కలో ఉన్న గుంతలోకి వెళ్లి ఆగిపోయింది. కండిషన్ లేకుండా బస్సులు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా కోరుచున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నాయకులు బాబు, భార్గవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

.వివరాలు వెల్లడించిన డిఎస్పి వెంకటేశ్వర్లు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం ఇరువెందుల గ్రామంలో జరిగిన హత్యకు కారణమైన వారిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.అందుకు సంబంధించిన పూర్తి వివరాలు శింగనమల పోలీస్ స్టేషన్లో అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శింగనమల మండలం ఇరువెందుల గ్రామంలో రస్తాకు ముళ్ళ కంపలు అడ్డం వేశారని దాసరి ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులు మరియు మైలే శంకరయ్య అతని కుటుంబ సభ్యులు ఘర్షణ పడ్డారని ఘర్షణలో మైలే శంకరయ్యకు అతని కుటుంబ సభ్యులకు రక్త గాయాలయినట్లు తెలియజేశారు. శంకరయ్యను కట్టెలు, రాళ్ళతో కొట్టి హత్య చేసినన కేసులో ముద్దాయిల అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలియజేశారు.నిందితులు ఇరువెందుల గ్రామానికి చెందిన దాసరి ప్రభాకర్,దాసరి త్రినాథ్,దాసరి రమేష్ ,దాసరి శేఖర్,దాసరి నాగేంద్ర, దాసరి రామచంద్ర,దాసరి శ్రీనివాసులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు.వివరాలోకి వెళితే శింగనమల మండలం ఇరువెందుల గ్రామంలో ఈనెల 3వ తేదీన మృతుడు శంకరయ్య మనవరాలు శ్యామల తన ఇంటికి వెనక ఉన్న దారికి ముళ్ళ కంపలు అడ్డం వేసిన విషయంలో ముద్దాయి ప్రభాకర్ భార్య సరస్వతి,అతని తల్లి రత్నమ్మలు సదరు శ్యామలతో గొడవపడ్డారు. ఇదే విషయంలో ప్రభాకర్, వారి బంధువులు కర్రలు,రాళ్ళు తీసుకొని శ్యామల భర్త మల్లికార్జున పై దాడి చేయడానికి ప్రయత్నిస్తూ శంకరయ్య ఇంటి వద్దకు వెళ్ళగా శంకరయ్య ఊరిలో పీర్ల పండగ ఉందని గొడవలు వద్దు ఏమైనా సమస్యలుంటే పండుగ అనంతరం మాట్లాడుకుందామని సర్ది చెప్పుతుండగా అంతలోనే ప్రభాకర్, అతని తమ్ముడు త్రినాథ్, అతని బంధువులు అయిన రమేష్, శేఖర్, నాగేంద్ర, రామచంద్ర, శ్రీనివాసులు, సరస్వతి, రత్నమ్మలు అందరూ కలసి శంకరయ్య పైన మరియు బాల గంగిరెడ్డి,నాగేంద్ర, అమ్ములన్న, పెద్ద రాజు పై రాళ్ళు ,,కట్టెలతో దాడి చేయగా శంకరయ్య తలకు బలమైన దెబ్బ తగలడంతో శంకరయ్య అక్కడే మృతి చెందినట్లు తెలియజేశారు. తమకు రాబడిన సమాచారం మేరకు ముద్దాయిలు శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద వుండగా అరెస్టు చేసినట్లు తెలియజేశారు.వారిపైన 5 పిఎస్ సిఆర్ నెంబర్ 70/2025 యూ/ఎస్ 103 (1), 118(1) ఆర్ /డబ్ల్యూ 3(5)బిఎన్ఎస్ నమోదు చేశామని డిఎస్పి తెలియజేశారు.ఈ సమావేశంలో ఎఎస్ఐ చితంబరయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు...

## - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నర్సయ్య,ఆర్డీవో సువర్ణ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. కార్యక్రమంలో పుట్టపర్తి-93,పెనుకొండ-85, ధర్మవరం-64, మరియు కదిరి-39 వినతులు మొత్తం 281 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 61 ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఇందులో కుటుంబ కలహాలు, భూ సమస్యలు , సైబర్ మోసాలు , ఆస్థి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ శిక్షణ తరగతులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం విజయభారతి బిఈడి కాలేజీలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ ట్రైనింగ్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 235 మంది ప్రధానోపాధ్యాయులు శిక్షణను తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నాయకత్వ లక్షణాలను పెంపొందించే విషయమై వివిధ రకాలైన అంశాలతో కూడిన శిక్షణ ఉంటుంది ఇది నాలుగు రోజులు పాటు జరుగుతుంది. ఈ శిక్షణకు ప్రారంభానికి సమగ్ర శిక్ష ఎపిసి టి. శైలజ, స్టేట్ అబ్జర్వర్ బి సురేష్ పాల్గొన్నారు. అలాగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురు ప్రసాద్, ఎంఈఓ లింగా నాయక్, ఎంఈఓ కోర్సు డైరెక్టర్గా వ్యవహరించారు. జిల్లా సమగ్ర శిక్ష ఏఎమ్ఓ వేణుగోపాల్ శిక్షణను పర్యవేక్షిస్తున్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యవసాయ కమీషనర్, డి జి. విజిలెన్స్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడిఏ సాలు రెడ్డి, ఎస్ఐ నరేంద్రభూపతిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఎరువుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఫారం ఓ లేని కారణంగా రూ. 7,25,000 ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు.ఈ కార్యక్రమం లో జెడి ఆఫీస్ టెక్నికల్ ఏవో వంశీ కృష్ణ ,రూరల్ ఏవో వెంకట్ కుమార్ పాల్గొన్నారు.



# ముఖ్య నేత చాటున.."భో"మేత!

## - నార్పల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన

## - ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ విన్నపాలు

**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** అమ్మ తహసిల్దార్ అది ప్రభుత్వ భూమి. ఇదివరకే మీకు అర్జీ ఇచ్చాము. ఆ విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని ఎన్నోసార్లు విన్నవించాము. మీ మౌనం ఆ భూ బకాసురులకు కల్పతరువుగా మారిందని మండల సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నార్పల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఎమ్మార్వో కు వినతితో విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ... నార్పల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 197/2లో నిరుపేద కుటుంబాలకు గతంలో ప్రభుత్వం ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో కొత్త స్థలాన్ని ప్రభుత్వం అవసరాల నిమిత్తం కేటాయించడం జరిగిందని, ఆ స్థలం పైనే తెలుగుదేశం పార్టీలో కీలకంగా ఉన్న ఆకుల కుటుంబానికి ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్న మల్లారెడ్డి ఆ ప్రభుత్వ స్థలంలో ముల్ల పొదలను తొలగించి కబ్జాకు పాల్పడుతున్న విషయాన్ని క్షుణ్ణంగా తహసిల్దార్ కు వివరించారు. అయితే సంబంధిత ఆక్రమణదారుడు గతంలో ఈ స్థలానికి తమ పేరు మీద ఢీ పట్టా ఇచ్చారని చెబుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆ కాలనీవాసులు మూకుమ్మడిగా సిపిఐ




నాయకులతో కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసిల్దారును కోరారు. భూ కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై నేర చరిత్ర ఉందని, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. తహసిల్దార్ కు విన్నవించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, నాయకులు వడ్ల సూర్యనారాయణ, సుధాకర్, పెద్ద పెద్దయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక (పోష్) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 (పోష్)ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు ( నివారణ నిషేధం , దిద్దుబాటు) చట్టం- 2013 పై రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పని ప్రదేశాలలో ముఖ్యంగా వార్డు, గ్రామ, మండల, డివిజన్ సబ్, డివిజన్ మరియు జిల్లాస్థాయిలలోని అన్ని కార్యాలయాల్లోనూ ఈ చట్టంలోని సెక్షన్ - 4 ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసే దిశగా అవగాహన చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ వివరాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వారికి సమర్పించాలని అలాగే ప్రతి కమిటీ సభ్యుల వివరాలను షి - బాక్స్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా అధికారులు వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని తనకు



నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పని ప్రదేశంలో మహిళల భద్రత కోసం మహిళలు ఎలాంటి దోపిడీకి గురి కాకుండా గౌరవంతో పనిచేయాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2013 డిసెంబర్ 9న ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. మహిళల హక్కులను పర్యవేక్షించడం మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ నిర్దేశించిన మార్గదర్శకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే లైంగిక వేధింపులపై మహిళలు ఆన్లైన్లో ఫిర్యాదు చేసుకునే అవకాశం షి - బాక్స్ పోర్టల్ లో ఉందని లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఎవరైనా నేరుగా షి - బాక్స్ లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని దీనికై మహిళ భద్రతకై ఏర్పాటు చేయబడిన హెల్ప్లైన్ 181 కు ఫోన్ కాల్ చేసి మహిళల సమస్యలను తెలుపవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# ధర్మవరం చేనేత పట్టు చీరకు జాతీయ గుర్తింపు..

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ ధర్మవరం చేనేత కార్మికుల నైపుణ్యానికి, పట్టుదలకు ఇది గౌరవ సూచికని, ఈ అవార్డు వల్ల ధర్మవరం చేనేత రంగానికి మరిన్ని కొత్త అవకాశాలు వస్తాయన్నారు. మార్కెట్, ఉపాధి అవకాశాలు మరింత పెరగడానికి, అంతర్జాతీయ గుర్తింపు సాధించే మార్గంలో ఇది ఒక మైలురాయి అవుతుందన్నారు. ధర్మవరం చేనేత పట్టు చీరలకు ఈ గౌరవం దక్కినందుకు జిల్లా ప్రజలకు, చేనేత కార్మికులకు మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టిఎస్.ఎం చేతన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త, కేంద్ర సహాయ వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి జితిన్ ప్రసాద, తదితరులు పాల్గొన్నారు.

# హద్దులేని.. మద్యపుటేరులు!

**మొదటి పేజీ తరువాయి**

ముందువైపు షట్టర్ క్లోజ్ చేసి వెనకవైపు బార్ల తెరుస్తూ మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. ఇదే కాక క్వార్టర్ పై రూ, 20 నుంచి 30 అదనంగా వసూలు చేస్తూ ఉండడంపై మద్యం ప్రియులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. .

## ముఖ్య నేత మౌనం ఎక్సైజ్ శాఖ చోద్యం..

సింగనమల నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో చూసినా హద్దు పొద్దులేని మద్యపుటేరులు పారుతున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించకపోయినా నియోజకవర్గపు ముఖ్య నేత, ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనంగా ఉండడం వెనుక తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతంగా ఉన్నతాధికారులకు తెలియకుండా పలువురు ఎక్సైజ్ సిబ్బంది తమదైన రీతిలో పలుచోట్ల చేతివాటం ప్రదర్శిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరి దీనిపై నియోజకవర్గ ముఖ్య నేత , ఎమ్మెల్యే ఎక్సైజ్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సి ఉంది.

# ఎమ్మెల్యే పర్యటనపై తహసిల్దార్ స్థల పరిశీలన



అమరాపురం మేజర్ న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మడక శిర రోడ్డు పక్కన డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహ ప్రతిష్ఠాపన కు ముస్తాబవుతున్న ప్రాంగణం ప్రహరీ గోడ నిర్మాణానికి ఈ నెల 16వ తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి సంబంధించి తాసిల్దార్ లక్ష్మీనరసింహం, మండల కన్వీనర్ కృష్ణమూర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ ఆధ్వర్యంలో భూమి పూజకు సంబంధించి చేపట్టే కార్యక్రమాలపై పర్యవేక్షణ చేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని ముఖ్యంగా దళిత కుటుంబాలు పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అనంతరం మండల దళిత నాయకులు జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, బహుజన చైతన్య వేదిక రాయలసీమ జోన్ అధ్యక్షుడు నారాయణప్ప, శివకుమార్ బహుజన చైతన్య వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు కెంచప్ప, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్, ఉదుగురు తిప్పయ్య , దళిత నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అశ్వర్థంలో కుళ్ళిన టెంకాయలు అమ్మకం

## – హెచ్ఆర్ఏజె ఉమెన్ ఫోర్ట్ అధ్యక్షురాలు సరస్వతి ఈవోకు ఫిర్యాదు

తాడిపత్రి మేజర్ న్యూస్ : పెద్దపప్పూరు మండలంలోని పప్పూరు అశ్వర్థ నారాయణ స్వామి ఆలయంలో దేవుడు దర్శనానికి వెళ్లిన హెచ్ ఆర్ ఏ జె ఉమెన్ ఫోర్ట్ అధ్యక్షురాలు కాకర్ల సరస్వతికి కుళ్ళిన టెంకాయలు దర్శనమిచ్చాయి. తను తీసుకున్న నాలుగు టెంకాయలు కూడా నాసిరకముగా ఉండి కుళ్ళిపోయి ఉన్నాయి. ఇదేమి అని టెంకాయలు అమ్మే వ్యక్తిని అడగగా నేను గుమస్తాను నాకు తెలియదు అన్నారు.



సరస్వతి కాంట్రాక్టర్ నంబర్ అడగగా గుమస్తా ఇవ్వలేదు. ఎంతో పేరు ప్రఖ్యాతలు గల అశ్వర్థ నారాయణ స్వామి టెంపుల్ లో ఇలా కుళ్ళిన టెంకాయలు అమ్ముతున్న వారి మీద చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ఈవో కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. సుబ్రహ్మణ్యం ఈవో వెంటనే స్పందించి ఆ కాంట్రాక్టర్ కి కాల్ చేసి గుమస్తాను పిలిపించి అన్ని టెంకాయలను కూడా అమ్మకుండా చేయడం జరిగినది. రేపటి రోజు నుంచి ఇలాంటి నాసిరకం టెంకాయలను అమ్మకూడదు అని గట్టిగా ఆదేశించడం జరిగినది. కాకర్ల సరస్వతి ఈవో సుబ్రహ్మణ్యం కి కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకున్నందుకు ధన్యవాదములు తెలియజేయడం జరిగినది.

# వార్డులలో మున్సిపల్ చైర్మన్ పర్యటన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో ఆబాద్ పేట, సూగురు నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఆబాద్ పేట, సూగూరులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు హనుమంతు, మోదా శివ, ప్యారు సాబ్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పథకాలు సద్వినియోగం చేసుకోండి.. ఎమ్మెల్యే



కదిరిటౌన్, మేజర్న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలుపొంది లబ్ది పొందాలన్న లక్ష్యంతో సూపర్సిక్స్ హామీలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి పట్టణంలోని 27వార్డులో 8వ రోజు కార్యక్రమాన్ని కొనసాగించారు. వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందికుంటకు తెదేపా నాయకులు, వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. ఆపై ఏమైనా సమస్యలున్నాయా? పథకాలు అన్నీ సక్రమంగానే అదుతున్నాయా? అని ఆరాతీయడం జరిగింది. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడుతామని వారికి హామీ ఇస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్కుమార్రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నీసా బహావుద్దీన్, వైస్ చైర్మన్ సుధారాణి, మైనార్టీ నాయకులు సలాంబీడి షఫి,నాయకలు పుల్లయ్య, క్రిష్ణమూర్తి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకొస్తా : ఎమ్మెల్యే



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకొస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వెస్ట్ గేట్ పరిధిలోని ఐదవ వార్డులో 10 లక్షలతో సిసి రహదారి నిర్మాణ పనులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఐదవ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మూడు లక్షలతో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, కమిషనర్ క్రాంతి కుమార్ లతో కలిసి నూతనబోరును వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల నాటికి మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకువస్తామన్నారు.పుట్టర్తి లోని పడమర గేటు రహదారి నిర్మాణానికి 88 లక్షలు మంజూరు అయ్యాయని, మున్సిపాలిటీలో రహదారుల నిర్మాణానికి మరో 75 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. పుట్టపర్తి లోని ప్రధాన రహదారులతోపాటు కాలనీలలో వీధి దీపాల కోసం 10 లక్షల నిధులు అయ్యాయన్నారు. పుట్టపర్తి లో ఉన్న శ్రీ సత్యసాయి భక్తులు పుట్టపర్తి అభివృద్ధిని కాంక్షించే వారు పుట్టపర్తి అభివృద్ధికి తమ వంతుగా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సత్యసాయి బాబా సత జయంతి ఉత్సవాలకు దాదాపు 105 కోట్లు సిఎస్ఆర్ ద్వారా నిధులు మంజూరు చేయబోతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పడమర గేటు ప్రాంతంలో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, శ్రీ సత్య సాయి ట్రస్ట్ స్థలం కేటాయిస్తే ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారిపల్లెలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు.

# ప్రభుత్వ సేవల గురించి అర్జీదారులకు అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులకు వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవలు గురించి సరైన విధంగా అర్థమయ్యేటట్లు బొమ్మలు గీయాలన్నారు. స్థానిక భాషలోనే అర్థమయ్యే విధంగా వీడియోలు రూపొందించాలన్నారు. సబ్ డివిజన్ అంటే ఏమిటి, చుక్కల భూమి, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కోర్టులు, మిగులు భూమి అంటే ఏమిటి, సరిహద్దులు చూపించడం, భూమి ఆక్రమణ, జాయింట్ ఎల్పీఎంలు, రీసర్వేలో విస్తీర్ణం తగ్గడం, అలైన్మెంట్, వెబ్లాండ్ కరెక్షన్, ఇళ్ల పట్టా, తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కలిగేలా బొమ్మలను గీయాలని, వీడియోలు రూపొందించాలని సూచించారు. అర్జీదారులకు ఏ విధంగా చెప్తే అర్థమవుతుంది, వారు అర్థం చేసుకోగలుగుతారు అనేది తెలియజేసేలా వాటిని తయారు చేయాలన్నారు. కలెక్టరేట్లో ఏముంది, తహసిల్దార్, ఆర్డీవో, జెసి కోర్టులు అంటే ఏమిటి అనేదానిపై కూడా వీడియోలు రూపొందించాలన్నారు. ప్రజలకు ఉపయోగ పడే, క్షేత్రస్థాయి, ఇతర అధికారులకు ఉపయోగపడే విధంగా వీడియోలు ఉండాలన్నారు. దీని ద్వారా అర్జీదారులకు ప్రభుత్వ సేవల గురించి అర్థమయ్యే విధంగా తెలియజేసేందుకు అవకాశం ఉంటుందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారం తక్కువగా ఉందని, ఇందుకు కారణం తెలుసుకోవాలని, సచివాలయ మానిటర్ సిస్టం మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# జిల్లా కోర్టు కాంప్లెక్ కోసం స్థల పరిశీలన

## కేటాయింపునకు చర్యలు చేపట్టాలని తహసీల్దార్కు జూనియర్ సివిల్ జడ్జి ఆదేశం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా లో జిల్లా కోర్టు కాంప్లెక్ సామూహిక భవన నిర్మాణాల నిమిత్తం అవసరమైన స్థలమును సత్వరమే సమకూర్చాలని జూనియర్ సివిల్ జడ్జి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. . సోమవారం సాయంత్రం పుట్టపర్తి బార్ కు చెందిన న్యాయవాదులు రెవిన్యూ సిబ్బంది తో కలసి జిల్లా కోర్టు సామూహిక భవనముల కొరకు అనువైన స్థలం కోసం కప్పలబండ పంచాయితీలో రెండు చోట్ల భూముల పరిశీలన చేసారు. తహసీల్దార్ కళ్యాణ్ సర్వే సిబ్బంది తో కలసి ప్రశాంతి గ్రామ్ లోని ఎన్ టీ చౌదరి లేఅవుట్ కు సమీపం లోనూ. మరియు పారిశ్రామిక వాడకు సమీపం లో చక్కటి మౌళికసదుపాయలను కల్గిన భూమిని రెవిన్యూ సిబ్బంది చూపెట్టారు. జిల్లా కోర్టు సామూహిక భవనాలకు 10 నుండి 12 ఎకరాలు భూమి అవసరమని ఆ దిశగా కేటాయింపు వుండాలని జూనియర్ సివిల్ జడ్జి తహసీల్దార్ కళ్యాణ్ కు సూచించారు. రెండు చోట్ల భూమిని పరిశీలించిన పిమ్మట వాటిపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వివాదాలకు తావులేని రీతిలో సత్వరమే గుర్తించిన రెండు చోట్ల ఏది త్వరితగతిన కేటాయింపుకు వీలవుతుందనే అనే అంశం పై తహసీల్దార్ ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు . వాస్తవంగా పారిశ్రామిక వాడకు సమీపం లోని దేవాదాయ శాఖ భూమి అత్యంత శ్రేయస్కరం గా వుంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే దీనిపై సంభందిత శాఖాధికారులు సమ్మతి కోసం మర్దన చేయాల్సివుంటుందని రెవిన్యూ సిబ్బంది సూచించగా ఆదిశగా చర్యలకు శ్రీకారం చుట్టాలని తహసీల్దార్ కు సూచించారు. యిందులో బార్ సభ్యులు చొరవచూపాలని జడ్జి సూచించారు. రెవిన్యూ సిబ్బంది తో కలసి పరిశీలించిన భూముల కేటాయింపు నిమిత్తం సత్వరమే కార్యాచరణ చేపట్టాలని జడ్జి తహసీల్దార్ కు సూచించారు. శాఖాపరమైన అధికారుల చర్చల్లో తాము కూడా పాల్గొని వారిని సమ్మతింపజేసేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని జూనియర్ సివిల్ జడ్జి ముజీప్ పసపల సయ్యద్ పేర్కొన్నారు. .యీ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి. న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి లెక్కల యదుభూషన్. చల్లా శేఖర్ భారతి రెడ్డి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రేపు రామగిరి ఎంపీపీ ఉపఎన్నిక

**- ఇప్పటికే రెండుసార్లు వాయిదా...**
**- మూడోసారైనా ఎంపీపీ ఎన్నిక జరిగేనా?**
**- టిడిపి, వైసీపీలో తీవ్ర ఉత్కంఠ !**



**రామగిరి మేజర్ న్యూస్ :** రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికపై తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే కోరం లేక రెండుసార్లు వాయిదా పడగా ముచ్చటగా మూడోసారి ఎంపీపీ ఎన్నిక బుధవారం జరగనుంది. ఈసారైనా రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక జరుగుతుందా లేదా అనే సందేహాలు అటు రాజకీయ వర్గాలతో పాటు మండల ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈనెల 16న ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఎంపీపీ ఎన్నిక జరుగుతుందా లేదా మళ్లీ వాయిదా పడుతుందా అన్న అనుమానాలు మండల వ్యాప్తంగా వినిపిస్తోంది. . కాగా రామగిరి ఎంపీపీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మీనిగ నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె స్థానంలో కొంతకాలం పాటు పేరూరు వన్ ఎంపీటీసీ బాసేకరన్న ఇంచార్జ్ఎంపీపీగా కొనసాగారు. ఈ ఏడాదిమార్చిలో ఎంపీపీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో అప్పట్లో రామగిరి మండలం లో ఉద్రిక్తత ఏర్పడింది ఎంపిపి ఎన్నిక విషయంలో మార్చి 26వ తేదీన రామగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైకాపా తెదేపా వర్ధీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది ఉద్రిక్త వాతావరణం లో పోలీసు బందోబస్తు నడుమ మార్చి 27న ఎన్నికల నిర్వహించిన సభ్యులు ముగ్గురే హాజరు కావడం వల్ల కోరం లేక ఎన్నిక వాయిదా పడింది. తిరిగి మే 19వ తేదీన ఎంపీపీ ఎన్నికలు నిర్వహించగా ఎంపీపీ స్థానం మహిళా రిజర్వేషన్ కావడంతో మహిళా సభ్యులు హాజరుకాక ఎన్నిక మరొక్కసారి నిరవధిక వాయిదా పడింది. ఈ రెండు సందర్భాలలో కూడా వైసీపీ ఎంపీటీసీలు ఎంపీపీ ఎన్నికలకు గైర్హాజరయ్యారు. తాజాగా ఈనెల 16వ తేదీన ఎంపీపీ ఉప ఎన్నిక నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల కావడంతో రామగిరి లో మరొక్కసారి ఉత్కంఠర వాతావరణం నెలకొంది. మూడోసారి కూడా వైసిపి ఎంపీటీసీలు వచ్చే సూచనలు ఉన్నాయో లేదో? వస్తారో లేదో? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముచ్చటగా మూడోసారి కూడా ఎంపీపీ ఎన్నిక వాయిదా పడితే? అధికారులు ఏమీ చర్యలు తీసుకుంటారో నన్న ఆందో ళన మండల ప్రజల్లో నెలకొంది.

# చంద్రన్న పాలన సురక్షిత పాలన..

**పేరూరులో డోర్ టు డోర్ కు విశేష స్పందన...**



**రామగిరి మేజర్ న్యూస్:** చంద్రన్న పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారు అని టిడిపి యువ నాయకుడు పేరూరు వడ్డే సుబ్బు పేర్కొన్నారు. మన ప్రియతమ నేత రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం రామగిరి మండలం పేరూరు గ్రామం 208 బూత్ లో డోర్ టు డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తరపున వారికి అందిన సంక్షేమ పథకాలను గూర్చి తెలియజేశారు. అలాగే భవిష్యత్తు లో తెలుగుదేశం పార్టీ తరపున వారికి అందించే సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి సమస్యలను నమోదు చేసుకొని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ఆయకట్ట చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, కో క్లస్టర్ చిత్రంజన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డే సుబ్బు, యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ %డ% మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దాదాపీరా, కో కన్వీనర్ బెస్త మల్లికార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డే కన్నా, యానిమేటర్ సుబ్రహ్మణ్యం, వడ్డె రాజా తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి పాదయాత్రలో బాధితుడి విన్నపానికి స్పందన

**- ఆరోగ్య సమస్యపై స్పందించిన మంత్రి**
**ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సాయం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్ట ణంలో చేపట్టిన ప్రజాసంక్షేమ పాదయాత్రలో భాగంగా తిక్క స్వామి నగర్ ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ పాదయాత్ర మొదటి రోజు, తిక్క స్వామి నగర్ ప్రాంతాన్ని సందర్శించగా, అక్కడ నివాసముంటున్న ప్రేమ్ కుమార్ అనే యువకుడు మంత్రి ని ప్రత్యక్షంగా కలిసాడు. ఆ యువకుడు తన కాలు గాయంతో (ఇంజురీతో) తీవ్ర వేదన అనుభవిస్తున్నానని, గాయస్థానంలో స్వెల్లింగ్ (ఉబ్బరం) వచ్చిందని, ఈ గాయం కారణంగా తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నానని మంత్రికి వివరించాడు. తన ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా విని, చూసి, ఆ యువకుడి బాధను అర్థం చేసుకున్న మంత్రి సత్య కుమార్ వెంటనే స్పందించారు. తిరుపతి రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, ప్రేమ్ కుమార్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రేమ్ కుమార్ వైద్యం మరియు ప్రయాణ ఖర్చుల విషయంలో ఆర్థిక సహాయం కోరగా, మంత్రి ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు సోమ్లా నాయక్, బాధితుడి నివాసంలో స్వయంగా కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ట్రాన్స్ఫార్మర్ కోసం నూతన దిమ్మె ఏర్పాటు

**-మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు**

ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాదయాత్రను పట్టణంలోని 22వ వార్డ్ సాయినగర్ ప్రాంతంలో కొనసాగించిన సంగతి తెలిసిందే. ప్రజల మధ్య నడుచుకుంటూ వెళ్లిన మంత్రి, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు నేరుగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సాయినగర్ కాలనీలోని మహిళలు స్థానికులు, తమ వార్డులో ఉన్న ఎలక్ట్రిసిటీ డీపీ దిమ్మె పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని మంత్రికి విన్నవించారు. సమస్య తీవ్రతను అవగాహనచేసుకున్న మంత్రి తక్షణమే స్పందించి, ఎలక్ట్రిసిటీ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ కి బీజేపీ నాయకులతో కలిసి కొత్త డిమ్మె ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలకు అనుగుణంగా, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ వేగవంతమైన స్పందనతో తక్కువ సమయంలోనే సోమవారం ఉదయమే కొత్త డిమ్మెను ఏర్పాటు చేశారు. ప్రతి సమస్యకూ పరిష్కారమే మా ధ్యేయం ప్రజల పక్షాన ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి పని చేస్తుంది అని బిజెపి నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు నబి రసూల్, మళ్ళీ, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కార్యకర్త పరిటాల శ్రీరామ్ సహాయం



**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా పనిచేసి అనారోగ్యంతో మరణించిన తెదేపా సీనియర్ మహిళా కార్యకర్త బళ్లారి నాగరత్నమ్మ కుటుంబానికి పరిటాల శ్రీరామ్ ఆర్థిక సాయం అందజేశారు. గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన బళ్లారి నాగరత్నమ్మ పార్టీలో ఎన్నో సేవలు అందించిందని, అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరమని, పరిటాల శ్రీరామ్ అన్నారు. నాగరత్నమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు. అందులో భాగంగా ఆమె భర్త అయిన బళ్లారి వెంకటేష్ కు తెలుగుదేశంపార్టీ పట్టణ కార్యాలయంలో మహిళ పార్టీ నేతలు మరియు తెదేపా నేతల చేతుల మీదుగా 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ చౌదరి, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, రాళ్లపల్లి షరీఫ్, విజయ్ చౌదరి, అమరా సుధాకర్, బీబీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు

**- కొత్తపేట సాయిబాబా దేవాలయంలో అనాధలకు అన్నదానం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కొత్త పేటలో గల సాయిబాబా దేవాల యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ ఉన్న వృద్ధులకు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రిషి అద్వాని జన్మదినం సందర్భంగా సాయిబాబా గుడి ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు తొడ్పాటు అందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రిషి అద్వానీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, ఉన్నత స్థాయి చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, చంద్రమౌళి, నబి రసూల్, నాగభూషణం, మల్లికార్జున, ప్రవీణ్ కుమార్, చెన్నా ఆదినారాయణ, గంజి నాగరాజు, మధు , ఓం ప్రకాష్, మహేష్, దామోదర పోరాళ్ల, వరలక్ష్మి, భాను, విజయలక్ష్మి, మంజుల బాయి, జయలక్ష్మి, ప్రదీప్, బండ్లపల్లి రాజా, ఈశ్వర్ నాయక్, బిల్లే చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేలూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధన

**-కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు టిడిపి నాయకుడు, ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, ధర్మవరపు మురళి మామ అయిన వేలూరి రామాంజనేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. తాడిపత్రిలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వేలూరి రామాంజనేయులు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## తాడిమర్రిలో విస్తృత వాహన తనిఖీలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఆధ్వర్యంలో ఎస్ ఐ కృష్ణవేణి అద్వర్యంలో సోమవారం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా పోలీస్ స్టేషన్ వద్ద ఈ తనిఖీలు జరిగాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలనే ఉద్దేశ్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని, సీటు బెల్టు పెట్టుకోకుండా కారు నడుపుతున్న వారిని, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని గుర్తించి వారికి జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా స్థానిక తాసిల్దార్ లక్ష్మీ నరసింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనాన్ని వండించాలని మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ వారికి మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు రవీంద్ర లకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు వంట చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని శుభ్రత పాటించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించాలని తెలియజేశారు. వండించిన అన్నం సాంబార్లను స్వయాన భుజించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**-హాజరైన నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీమ్ బేగ్**



మడకశిర మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా సెట్టిగుంటా లో ఆదివారం జరిగిన ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు విజయవంతం అయ్యాయని ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా వసీమ్ బేగ్ మీడియా తో మాట్లాడుతూ, రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొన్న ముస్లిం ఐక్యవేదిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ద్వారా ముస్లిం ఐక్యవేదిక రానున్న రోజుల్లో చేయాల్సిన కార్యాచరణ గురించి చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జీతాల కోసం మహిళా కార్మికుల ధర్నా



మడకశిర, మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణం లోని గోల్డెన్ ట్రేడ్స్ గార్మెంట్స్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు సోమవారం ఫ్యాక్టరీ బయట అమరాపురం ప్రధాన రహదారి పై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. గత రెండు నెలల జీతాలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ,నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందిస్తూ త్వరలోనే కార్మికుల జీతాలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.

## శ్రావణ మాస పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రసి ద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి శ్రావణ మాస మహోత్సవ ఆహ్వాన పోస్టర్లను సోమవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ శ్రావణమాసం ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్ బాబు, ఆలయ ఈవో మురళి క్రిష్ణ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆర్ఎం, అర్చకులు నాగరాజు, ఆంజనేయ దాస్ పాల్గొన్నారు.

## కేజీబీవీకి బకెట్లు వితరణ

తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరి బాయి గాంధీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు సోమవారం రోజు వారి ఉపయోగించే బకెట్లు అందించడం జరిగింది. అలాగే వారికి తెలియ జేస్తూ విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ట్రస్టు సహాయం చేస్తుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ ట్రస్టు ముఖ్య ఉద్దేశం పేద ప్రజలకు విద్య, ఆకలి, ఆరోగ్యం, ఉపాధి, క్రీడలను ప్రోత్సహించడం అని వారికి తెలియజేస్తూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థినులను ట్రస్టు తరపున కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మడకశిర ఆర్టీసీ డిపో బస్టాండు అభివృద్ధికి చర్యలు

**- ఎంపి నిధులు రూ.50లక్షలతో వివిధ అభివృద్ధి పనులు - మడకశిర డీఎం రంగ భాష్యం**



మడకశిర,మేజర్ న్యూస్ :మడకశిర ఏపీఎస్ఆర్టీసీ డిపోతో పాటు అమరాపురం,గుడిబండ మండల కేంద్రాలలోని ఆర్టీసీ బస్ స్టాండులు అభివృద్ధికి తగు చర్యలు చేపట్టినట్లు ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో మేనేజర్ రంగబాష్యం తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ, హిందూపురం ఎంపి బికె పార్థసారథి ప్రత్యేక చొరవతో రూ 50 లక్షలు నిధులతో మడకశిర డిపోతో పాటు, బస్ స్టాండు, అమరాపురం, గుడిబండ ఆర్టీసీ బస్ స్టాండులు వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.అమరాపురం బస్ స్టాండు లో సీసీ రోడ్డు నిర్మాణం,వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం తదితర అభివృద్ధి నిర్మాణం పనులు చేపట్టెందుకు సోమవారం తనతో పాటు పంచాయతీ రాజ్ శాఖ అమరాపురం ఇంచార్జి ఏఇ నాగన్న తదితరులతో కలసి బస్ స్టాండు పరిసర ప్రాంతంను పరిశీలించడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు,వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం పనులకు చర్యలు చేపట్టనున్నట్లు డిఎం రంగ భాష్యం తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయండి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చినప్పుడే అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అందుకు గత తొమ్మిది నెలలుగా ఏ ఒక్క పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పాలన కుంటుపడుతోందని నల్లమాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్ ఆవేదన చెందారు. నల్లమాడ పంచాయతీ పరిధి లోని గ్రామాలలో పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నట్లు సర్పంచ్ పేర్కొ న్నారు. ముఖ్యంగా వీధిలైట్లు తాగునీటి బోరు బావులు మరమ్మతులకు, కొత్తగా ఏర్పాటు చేయబోయే స్టార్టర్లు మరమ్మతులు, పారిశుద్ధ్య కార్మి కులకు జీతాల చెల్లింపు తదితర వాటికి నిధులు చెల్లించడంలో నిధుల లేమి కారణంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానిక సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 కి పైగా దాకా కొత్త బోర్లు, మోటార్లు, స్టార్టర్లు, పైప్ లైన్లు వేయడం జరిగిందని దాదాపు 50 లక్షల దాకా బిల్లులు రావాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నిధులు రాక అనేక ఇబ్బందులు పడ్డామని, కూటమి ప్రభుత్వం లోనైనా పంచాయతీలకు మంచి కాలం వస్తుందని ఆశపడ్డా మని కానీ, ఈ ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో నిధులు మంజూరు చేయకపోతే పంచాయతీ ల అభివృద్ధి కష్టతరంగా మారుతుందని పేర్కొ న్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను తీవ్ర తరంగా ఆలోచించాలని... పంచాయతీలకు నిధులు వచ్చే విధంగా చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు.

# నెల రోజులుగా తాగునీటి కష్టాలు..!

**- నిలిచిన శుద్ధ జలం నీటి సరఫరా**



అగళి మేజర్ న్యూస్:అగళి మండలంలో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ శుద్ధ జలం తాగునీరు సరఫరా లేక ప్రజలు నెల రోజులుగా దుర్భరమైన జీవనం గడుపుతున్నారని వైఎస్సార్సీపీ నాయకులు సోమవారం తహ సిల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం సమర్పించారు. మండలంలో నీరు తాగడానికి అత్యధిక శాతం మంది శుద్ధ నీటిపైనే ఆధారపడుతున్నారని ఫిల్టర్ చేసిన నీరు రుచికరంగా అనిపిస్తుండడంతో ఎక్కువ మంది వాటిని తాగుతున్నారు. గత ప్రభుత్వంలో మిత్ర ఏజెన్సీ ద్వారా ఐదేళ్లు సక్రమంగా నీటిని సరఫరా చేయడం జరిగిందని అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలంలో నెల రోజులుగా ఫిల్టర్ వాటర్ సరఫరా చేయడం లేదని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. మండలంలో అగళి రామాపురం, రామనపల్లి, హళ్లికెరా, ముత్తేపల్లి, కొమరేపల్లి, కదిరేపల్లి, కరిదాసనపల్లి, బొమ్మరసనపల్లి,హ నుమనపల్లి, మ దూడి,మధుడి గొల్ల హట్టి, నరసాంబూ ది పి. బ్యా డిగెర డొక్కల పల్లి,గాయత్రీ కాలనీ హెచ్ డి హళ్లి తదితర గ్రామాల్లో సుమారు 18 శుద్ధ జలం వాటర్ ప్లాంట్ లు ఆయా గ్రామాల్లో దిష్టిబొమ్మల దర్శనమిస్తున్నాయని పట్టించుకున్న నాథుడే కరువయ్యారన్నారు. ప్రైవేట్ ఏజెన్సీల వారు టాంకర్ల ద్వారా ప్రతి గ్రామంలో ఒక బిందె నీటిని రూ. 15 రూపాయల నుంచి రూ.20 రూపాయల దాకా అమ్ముకుంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారని అయితే ఆ నీళ్లు తాగడం వల్ల లేనిపోని రోగాలు వస్తున్నాయని వందలాది రూపాయలు ఖర్చుపెట్టి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని వైకాపా నాయకులు వాపోతున్నారు. సత్వరమే మండలంలో శుద్ధజలం తాగునీటి కష్టాలు తీర్చాలని సోమవారం తహసిల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ తాగునీటి సమస్యను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి తాగునీటి కష్టాలు తీరుస్తానని తహసిల్దార్ సుబ్బారావు వైకాపా నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్ సర్పంచులు ముద్దరాజు, మధు, హనుమంతరాయప్ప, బసవరాజు,నాయకులు నాగరాజు, పవన్,లింగరాజు, గోవిందప్ప, నాగేంద్ర, కొండ నాగరాజు, రాజప్ప, మారన్న, మంజు,సి.కె. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి శ్రీ దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.51,116 విరాళం..



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయ ఆవరణం లో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మైన్స్ అండ్ స్టోన్ క్రషర్ యాజమాన్యాలు సుధీర్ రెడ్డి ఆనంద్ రెడ్డిలు విరాళం అందజేశారు. సోమవారం మధ్యాహ్నం ప్రెస్ క్లబ్ పనులను పరిశీలించి, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులకు వారు రూ. 51,116 విరాళం అందజేశారు. అనంతరం మరోసారి పూర్తయిన తర్వాత ప్రెస్ క్లబ్ కు అవసరమైన మేరకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగిల్ విండో అధ్యక్షుడిగా రామాంజనేయులురెడ్డి బాధ్యతలు స్వీకరణ



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని వ్యవసాయ సహకార బ్యాంకు సింగిల్ విండో అధ్యక్షుడిగా పాళ్యం రామాంజనేయులు రెడ్డి (రాము) సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకు సభ్యులందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రమణ, యూనస్, తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాటంలో గెలిచి.. గాలి మాటలు మాట్లాడుతున్నావు

**– జీఓ చూపించమంటే ఎందుకు అంత మంట – మావెంట రండి అభివృద్ధి చూపిస్తాం**

**– ఎమ్మెల్యే దగ్గుపాటి పై మేయర్ మహమ్మద్ వసీం విమర్శలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గాలి వాటంలో గెలిచి గాలి మాటలు మాట్లాడుతున్నారని మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు,బీసీ సెల్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మన్న,కార్పొరేటర్లు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అపద్దాలు,మోసపూరిత హామి లతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు యేడాది పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా,ఒక్క అభిరుద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. అయినా ప్రజలను మభ్యపెట్టేందుకు సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారని విమర్శించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలో రెండు రోజులు మాత్రమే స్థానికంగా వుండే వారని సుపరిపాలన కార్యక్రమం కోసం ఇప్పుడు 10 రోజులుగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటిలాగే చెప్పిన అపద్దాలనే చెపుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నగరంలో రూ. 118 కోట్లతో అభిరుద్ధి చేశాను అని చెపుతున్నారని,ఇందులో రూ. 31 కోట్లు జనరల్ ఫండ్స్ పనులు,ఎన్ క్యాప్ నిధులు రూ. 15 కోట్లు, రూ. 12 కోట్లుతో డంప్ యార్డ్ అభిరుద్ధి పనులు చేసినట్లు అపద్దాలు చెపుతున్నారని ఆరోపించారు. అదే విధంగా రుద్రంపేట రోడ్ నేనే చేశాను,




నారాయణ పురం బ్రిడ్జి నేనే నిర్మించా,పంగల్ రోడ్ నుండి బళ్లారి బైపాస్ వరకు ఫోర్ లైన్ రోడ్ టీడీపీ హయాంలోనే మంజూరు అయ్యింది అంటూ గాలి మాటలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నారాయణపురం బ్రిడ్జి నిర్మాణానికి 15.11.2023న,రుద్రంపేట రోడ్ నిర్మాణానికి 27 07 2021 జీఓ లు విడుదల అయ్యాయని గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభిరుద్ధికి సంభందించి విడుదలైన జీఓ ఒక్కటి ఉంటే చూపించమంటే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,పెద్దలను గౌరవించి నిజాలు మాట్లాటడం ఇప్పటికైనా నేర్చుకోవాలని సూచించారు. వైసీపీ హయాంలో నగరంలో 211 అభిరుద్ధి పనులు మంజూరు చేసి టెండర్లు పిలిస్తే కుట్రరద్దు చేశారు అధికారంలోకి రాగానే ఆ పనులు రద్దు చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో జరిగిన అభిరుద్ధి యేడాది కూటమి పాలనలి జరిగిన అభిరుద్ధి ఏమిటో ప్రజలు గమనించాలని,నేడు కూటమి నేతల ఒత్తిళ్లతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా ఐదేళ్ల లో నగరంలో ప్రశాంతంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు భూకబ్జాలు అధికం కావడమే కాకుండా స్వంత పార్టీ నేతపై హత్యాయత్నం,రూమ్ ఇవ్వలేదని లాడ్జ్ పై దాడి,బార్ పై దాడి వంటి ఘటనలలో ముఖ్య నాయకుడిపైనే ఆరోపణలు వచ్చాయని,వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై దాడి,జెడ్పి చైర్మన్, మేయర్ ఛాంబర్ లలో దౌర్జన్యంగా ప్రవేశించిన తీరు కూటమి నేతల దౌర్జన్యాలకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి వాటికి మేము బయపడమని ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటామని,దైర్యంగా ప్రజలలోకి వెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని,దళితుల అసైన్డ్ భూములు రిజిస్టర్ కాకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. నగర అభిరుద్ధిపై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో అర్బన్ బీసీ విభాగం అధ్యక్షులు లక్ష్మన్న కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా, కమల్ భూషణ్,శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, ఇషాక్,కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్,నాయకులు రామచంద్ర, దాదు, రియాజ్, కుళ్లయిస్వామి, మహబూబ్ బాషా ,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# మద్యం స్కాం జగన్‌ను మద్యం బాటిల్లోనే బంధింపు

**– కదిరి నియోజకవర్గంలో ఎంఅండ్ఎం స్కామ్ – సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ.. ప్రతి కుటుంబాన్ని సంక్షేమ ఫలాలు**

**– నియోజకవర్గంలోని చెరువుల కింద ఆయకట్టుకు నీరందించడానికి కృషి చేస్తున్నాం – మీడియాతో ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, మేజర్‌న్యూస్ :** జగన్ అనే రాక్షస బూతాన్ని మద్యం స్కామ్‌లోనే మద్యం బాటిల్లోనే బందించడం జరుగుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కదిరి పట్టణంలోని 27 వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కదిరిలో నియోజకవర్గంలో ఎంఅండ్ఎం స్కామ్ బయట పడిందని,వచ్చే రోజుల్లో ఈ మద్యం కుంభకోణంలో వారు బయటపడుతుందని, వారు తిరగాలంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. పేర్ని నాన్ని నిన్నటి రోజున రప్పా రప్పా ఏందీ,చీకట్లో కన్నుకొడితే పనులు జరిగిపోవాలా అంటాడు..మళ్లీ నేను నరకమని చెప్పలేదు.. మూడు నెలలు ఆగండి ఆరోగ్యం బాగుచేసుకొని వారొస్తారంటారని, ఏం మీరు మగవాళ్లు కాదా? మీకు చేవలేదా? చేతకాదా? అంత వరకు రాజకీయాలు చేయకూడదా, పార్టీలు కాసుకొని ఉండాలా? అంటూ మండి పడ్డారు. పేర్నినానికి పిచ్చి పట్టిందని, అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ఏ ఒక్క నాయకుడి కోస ఆగవని, వారు లేకపోయినా రీప్లేస్ చేసుకొని రాజకీయాలు సాగుతుంటాయని తెలిపారు. మీ వంశీ, జగన్, వాళ్ల తాతరాజారెడ్డి వచ్చినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఈ రాష్ట్రాభివృద్దిని, సంక్షేమాన్ని ఆపలేరన్నారు. రాష్ట్ర ప్రజల బాగోగులు, సంక్షేమాన్ని




మరింతగా అందించాలన్న తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తూ పథకాలు అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోవడం, పథకాలు అందకపోతే అందించే ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువను మరింతగా విస్తరించి, చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని, అందులో భాగంగానే చెరువుల సాగయ్యే పొలాలు ఉండడంతో అన్నీ చెరువులకు నీరు నింపే కార్యక్రమం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు శూన్యమని, కానీ జగనన్న కాలనీ ల్లో పేదలకు ఇల్లు ఇవ్వకుండా నాయకులు కాజేసి అమ్ముకొన్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ప్రధాన మంత్రి నరేంద్రమోడి సహకారంతో రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రూ. 15వేల కోట్లు గ్రాంట్ కింద మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12వేలకోట్లు మంజూరు చేయించి, పనులను శరవేగంగా చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్, వైసీపీ నాయకులు అడ్డుకొంటుంటే, మళ్లీ జగన్ రాకుండా పెట్టుబడులు పెట్టడానికి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నింపుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధికి వైసీపీ నాయకులు అడ్డుకోవడం మానాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, నాయకులు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు





# జ్వరం అని వెళితే పుండు చేశారు..

**– గార్లదిన్నెలో వికటించిన ఆర్.ఎం.పి వైద్యుడి వైద్యం**

**– తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరిక**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆర్ఎంపీ వైద్యుడి వైద్యం వికటించి ఓ వృద్ధుడి ప్రాణాల మీదకి తెచ్చింది. జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న గార్లదిన్నె మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి అనే వృద్ధుడికి కాలికి చిన్న చెక్క ముక్క తగిలి తీవ్రమైన నొప్పి కలిగింది. దీంతో అతనికి జ్వరము కూడా రావడంతో గార్లదిన్నె మండల కేంద్రంలోని శ్రీనివాసులు అనే ఆర్ఎంపి వైద్యుడి దగ్గరకు వెళ్లారు. దీంతో అతిని పరీక్షించిన సదరు వైద్యుడు ఎలాంటి భద్రతా ప్రమాణాలను పాటించకుండా సూది వేయకూడదనే నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి సూది వేశాడు. దీంతో సోమవారం ఒక్కసారిగా సదరువృద్ధుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఒక్కసారిగా కాలు వాపు చేసి కనీసం నడవలేని పరిస్థితిలో అత్యంత దయనీయ పరిస్థితిలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నాడు. దీంతో అతనిని పరీక్షించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చేర్చుకున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఇష్టానుసారంగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి వైద్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి ఆర్ఎంపి వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ప్రజలకు సేవ చేయడమే

# టిడిపి ఏకైక లక్ష్యం

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమ పరంగా ప్రజలకు సేవ చేయడమే తెలుగుదేశం పార్టీ ఏకై క లక్ష్యం అని ధర్మవరం మండలం మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు పేర్కొన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం మండల%శ్% క్లస్టర్ 7 పరిధిలోని రావుల చెరువు గ్రామల్లో క్లస్టర్ ఇంచార్జ్ , కో క్లస్టర్ ఇంచార్జ్ ల తో పాటుటీడీపీ నేతలు,బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జులతో ,కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరంగా దూసుకుపోతుందన్నారు. ప్రతీకారాలకు ఆస్కారం లేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించారని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి సిసి రోడ్ల ద్వారా రూపురేఖలు మారుస్తున్నారని అన్నారు రైతులకు సబ్సిడీల ద్వారా డ్రిప్పు పరికరాలు , హార్టికల్చర్, ట్రాక్టర్లకు సంబంధించిన యంత్ర పరికరాలను సైతం ఇస్తున్నారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమార్కులపై

# క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సిపిఐ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో 650-2 సర్వే నెంబర్ లో కొందరు అన్యకాంతం చేసి న అక్రమార్కులపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ధర్మవరం సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. నిజమైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు దక్కాల్సిన రెండు ఎకరాల భూమిని కొంతమంది అన్యాక్రాంతం చేసి ఆ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆ కట్టడాలు వెంటనే తొలగించి, అక్రమార్కుల పైన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి,కార్మికులకు న్యాయం చేయాలని సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, సుబ్బు, చిన్న, జనార్దన్, మస్తాన్, బాబావలి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

### కలసి శ్రమిద్దాం..

# చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిద్దాం

**- ప్రజా సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డి**
**- "బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ" క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్**



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** యల్లనూరు, పుట్లూరు, బుక్కరాయసముద్రం మండలాల్లో వైఎస్సార్‌సిపి విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శైలజానాథ్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అరాచకాలను, మోసపూరిత హామీలను ప్రజలకు వివరిద్దాం. ప్రజల పక్షాన పోరాటం చేద్దాం. వైఎస్సార్‌సిపి అధిష్ఠానం పిలుపునిచ్చిన 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేద్దామని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు.వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తామని చెప్పారు.

**నట్టేట మునిగిన అన్నదాతలు**

వైఎస్సార్‌సిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మే నెల చివరి నాటికి భూమి ఉన్న ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా పథకం కింద నిధులు జమ చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏటా రూ.20,000 అన్నదాత సుఖీభవ కింద అందజేస్తామని చెప్పినా అమలు చేయలేదని, పథకంపై పాలకుల్లో స్పష్టత లేదన్నారు. దీంతో అన్నదాతలు అప్పుల్లో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందజేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను కూడా వివరించాలన్నారు. అధికారం కోసం ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేసి కేసులు పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎంత భయపెట్టినా వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు భయపడరని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో అనంతపురాన్ని అభివృద్ధి చేస్తే, ఆ అభివృద్ధిని తామే చేసినట్లు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.చెన్నంపల్లి గ్రామంలో వైఎస్సార్‌సిపి కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడి చేస్తే, స్థానిక ప్రజా ప్రతినిధులు మొత్తం వైఎస్సార్‌సిపినే దాడి చేసినట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్ లేపుతూ హింసకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోని నాయకులు, వైఎస్సార్‌సిపి నాయకులపై దాడులు చేయకుండా, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**చంద్రబాబు మోసాలను ఎండగడదాం**

'రీ కాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో' కార్యక్రమం ద్వారా చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్లి ఎండగడదామని, కూటమి ప్రభుత్వ అక్రమ కేసులు, బెదిరింపులకు భయపడకుండా ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు హామీలను, మోసాలను ప్రజలకు వివరిద్దామని వైఎస్సార్‌సిపి జిల్లా యువజన అధ్యక్షుడు సాకే చంద్ర, మండలాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, సర్పంచులు పిలుపునిచ్చారు.అనంతరం 'రీ కాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసిలు, సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా పొలాలకు రస్తా చూపించండి..

**ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేసిన అక్కంపల్లి రైతులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** మా పొలాలకు రస్తా చూపించండి అని రామగిరి మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందినటువంటి రైతులు కోరారు. వివరాల్లోకెళితే సోమవారం సాగు భూముల రస్తా విషయంలో మండల తహసిల్దార్ మరియు ఆర్ఐ కి, మండల సర్వేయర్ కి అక్కంపల్లి రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అక్కంపల్లి రైతులు మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా 40 మంది రైతులు గల భూములకు రాస్తా లేనందువలన పంటలు పండించుకోవడానికి చాలా ఇబ్బంది కలుగుతుంది,రస్తాఎక్కడి నుంచి అంటే అక్కంపల్లి గ్రామ చివర నుంచి గ్రామ పొలిమేరు నుంచి చివరి వరకు రాస్తా లేదు. అందుకే ఈ విషయం పైన రెవిన్యూ అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలేపల్లి పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ చౌదరి, ఎం నారాయణ చౌదరి, అక్కంపల్లి గ్రామం నుంచి, ఎన్ దైవదినం, పెద్దిరెడ్డి తిప్పన్నా, ఎన్ శేఖర్, ప్రేమ్ కుమార్, వి చంద్రమోహన్, వి నాగార్జున, ఈడిగ ఆనంద్, ఈడిగ క్రిష్టప్ప , ఈడిగ మురళి, ఈడిగ శంకరయ్య, బోయ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు

## నాణ్యమైన భోజనం, వసతులు కరువు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం, వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ని రెవెన్యూ భవన్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో మెను ప్రకారం అందించాల్సిన భోజనంలో నాణ్యత లోపించడంతో విద్యార్థులు తినడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచాలని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు కైలాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, కార్యదర్శి సాయి నితిన్, పులి కార్తికేయ, రాహుల్ రెడ్డి, రఫీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ కోసం 18న ధర్నా.. అపాస్ సంపూర్ణ సంఘీభావం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** 2003 డీఎస్సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని ఈనెల 18న కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేస్తున్నారు. అందులో భాగంగా అన్ని సంఘాలను ఆహ్వానిస్తున్నారు మద్దతు కోసం. అపస్ సంఘమును కూడా ఆహ్వానించడమైనది.. మరి దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు మేము 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేస్తున్నారు కానీ మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు అమలు కావడం లేదు.. కావున ప్రభుత్వం స్పందించి మన రాష్ట్రంలో కూడా 2003 డీఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని అపస్ జిల్లా శాఖ కోరడమైనది. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని జయప్రదం చేస్తామని. ప్రభుత్వం వెంటనే 2003 డీఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అన్నదానంతో పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 91 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, సుబ్బయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సీట్ల కేటాయింపులో గోల్మాల్

### - బహిర్గతం చేయాలంటూ ధర్నా చేపట్టిన ఏఐఎస్ఎఫ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని ఏపీ ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు కెటాయించిన సీట్లలో గోల్మాల్ జరిగిందని, వెంటనే విచారణ చేపట్టి, మెరిట్ ప్రకారం సీట్లు కెటాయించారా? లేదా? అనే అంశాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశపరీక్షల్లో క్వాలిఫై అయిన వారికి కాకుండా, అంతకన్నా మార్కులు తక్కువగా వచ్చిన వారికి సీట్లు కెటాయించడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. మాకన్నా తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు వచ్చాయంటూ స్వయాన విద్యార్థులే ఆరోపిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే లేదు మీకంటే వారికే మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు చెప్పడం శోచనీయమన్నారు. వారికి కావాల్సిన వారి పరీక్షా పేపర్లను ఎక్కువ మార్కులు వచ్చేలా పేపర్లు సిద్ధం చేసి, మార్కులు ఎక్కువగా వచ్చినట్లు చెప్పి., ఒరిజినల్ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను మోసం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కావున విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శి తరుణ్, నాయకులు మున్నా, సచిన్, బాలు, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాచి పట్టిన నీరే శరణ్యమా?

### మురడి పంచాయతీలో అంబేద్కర్ కాలనీలో దుస్థితి

### ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో పేరుకుపోయిన పాచి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి పంచాయతీలోని అంబేద్కర్ కాలనీలో తాగు నీటి ట్యాంకు చుట్టూ పాచిపట్టి రోగాల బారిన పడుతున్నామని అంబేద్కర్ కాలనీవాసులు పేర్కొన్నారు... వివరాలకు వెళితే మండలంలోని 16 పంచాయతీల్లో తాగునీటి ట్యాంకుల్లో పాచి పట్టిన దుస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో ట్యాంకుల శుభ్రం అఘోర అగమ్యాచరింగా మారింది. గ్రామపంచాయతీలో నిబంధనల మేరకు నెలకు రెండు సార్లు ట్యాంకుల శుభ్రం చేయాల్సి ఉంది. అయితే గ్రామాలలో ట్యాంక్ చుట్టూ పాచి పట్టిన దుస్థితి ఉండడంతో తాగునీరులోకి కలుషితమై రోగాల బారిన పడుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పాచి పట్టడంతో తాగునీరు పట్టుకోడానికి దుర్గంధం వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ట్యాంకులు శుభ్రం చేయించి, రోగాల బారిన పడకుండా కాపాడాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో యోగానందను వివరణ కోరగా ట్యాకుల శుభ్రపు చేయిస్తామని ఆయన తెలిపారు.

# గుడ్డు లేకుండా మధ్యాహ్నం భోజనం



పరిగి మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని జై భీమ్ పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు నాగరాజు ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ సోమవారం పరిగి మండలంలోనీ అన్ని పాఠశాలల్లో పర్యటించారు మధ్యాహ్న భోజనంలో గుడ్డు కనిపించలేదు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడం లేదంటూ నాగరాజు రవికుమార్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం దగ్గర మోకాళ్ళతో డప్పు వాయించి నిరసన వ్యక్తం చేశారు .అలాగే డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం వారానికి ఐదు రోజులు కోడిగుడ్డు ఇవ్వాలి కాకపోతే ఈ వారంలో పరిగి మండల0లో విద్యార్థులకు కోడిగుడ్డు అందించలేదు ఈ విషయాన్ని ఎంఈఓ లక్ష్మీదేవి శేషాచలం దృష్టి తీసుకెళ్లగా నిర్లక్ష్య0గా సమాధానం చెబుతూ హనుమాన్ ట్రేడర్స్ వాళ్ళకి కోడిగుడ్లు అందకపోవడంతో వాళ్లు స్కూల్ కి సప్లై చేయలేదని హనుమాన్ ట్రేడర్స్ వత్తాసు పలకడాన్ని జై భీమ్రావు భారత్ పార్టీ ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు దళిత సంఘాల నాయకులు రమేష్ ఖండిచారు. ఎంఈఓనీ ఈ విషయంపై వివరణ కోరగా మండలంలో57 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 57 పాఠశాలలకు గాను 51 పాఠశాలల్లో భోజనంతోపాటు గుడ్డు అందించారు ,మరో ఆరు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్డు కనిపించలేదు. ఇటీవలే మెగా పిటిఎం కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరు కావడంతో పాఠశాలలో ఉన్న కోడిగుడ్లు వారికి విందులో వడ్డించడం జరిగింది అందువల్ల కోడిగుడ్లు విద్యార్థులకు అందించలేకపోయామని తెలిపారు.హనుమాన్ ట్రేడర్స్ వారిని వివరణ కోరగా పాఠశాలకు సోమవారం సరిపడే ఎగ్స్ అందించడం జరిగింది. పిటిఎం ప్రోగ్రాం కారణంగా కొన్ని పాఠశాలలో గుడ్డు ఖాళీ అయ్యాయని తెలిసింది వెంటనే మంగళవారం ఉదయం అన్ని పాఠశాలలకు గుడ్డు సరఫరా చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం..

### - సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్




లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రం లో పిల్ల గుండ్ల సిపిఐ కాలనీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శివప్ప అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేశారు ప్రజా సమస్యల పరిష్కారానికి, భూ పోరాటాల కి దేశ స్థాయి ఉద్యమాలను పార్టీ చేపట్టిందన్నారు. నిరంతరం ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు అనుసరిస్తున్న విధానం పై ఎప్పటికప్పుడు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో అప్పులు ఉన్నాయి గాని పేద ప్రజలకు అందిన సంక్షేమం ఏది కూడా ఈ ఏడాదిలో లేదన్నారు. రాయలసీమకు హంద్రీనీవా జలాల తోనే సశ్యశ్యామలం సాధ్యమవుతుందని దీనిపై ప్రతి కార్యకర్త ఐకమత్యంగా పోరాడాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, హిందూపురం పట్టణ అధ్యక్షుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సోమందేపల్లి మండల కార్యదర్శి రాజగోపాల్, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మారయ్య, మంజు, గుల్జార్, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 2025-26కు గాను వివిధ విభాగాల్లో బోధన గాను అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్ర, ఆర్కియాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, కామర్స్ అండ్ మేనేజ్మెంట్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పూర్తిగా తాత్కాలికంగా భర్తీ చేసే ఈ పోస్టుల కోసం ఈ నెల 16వ తేదీ నియామక ప్రక్రియ జరుగుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి రూమ్ నెంబర్ 14 లో ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, విద్యకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని సూచించారు.

## ఘనంగా శ్రీధర్ చౌదరి జన్మదిన వేడుకలు...



కూడేరు మేజర్ న్యూస్: ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసుల ఆశీర్వాదంతో, కూడేరు మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో జన్మించిన గుండారపు శ్రీధర్ చౌదరి,తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఇలా ఎన్నో పదవులు చేపట్టిన శ్రీధర్ చౌదరి జన్మదిన వేడుకలు వారి సొంత గ్రామం కడదరగుంటలో ఘనంగా నిర్వహించారు, కూడేరు మండల వ్యాప్తంగా కాక, జిల్లా నలమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు వారి కుటుంబ సభ్యులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు పలువురు తెలియజేశారు. ఈ సందర్భంగా కదరకుంట గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు స్నేహితులు బంధుమిత్రులు భారీ కేకకట్ చేసి గ్రామంలో స్వీట్లు పంచుకొని ఒక పండుగ వాతావరణం లాగా శ్రీధర్ చౌదరి జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ పయ్యావుల బ్రదర్స్ ఆశీర్వాదంతో మరింత ప్రజలకు సేవ చేయాలని, పయ్యావుల బ్రదర్స్ ఆశీర్వాదంతో మరిన్ని రాజకీయ పార్టీ పదవులు ప్రజాప్రతినిధిగా దేవుడు ఆశీర్వాదముతో ఆయురారోగ్యాలతో ఉండాలని. మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. సర్పంచులు శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామిని కోరుకున్నట్లు వారు సంతోషాన్ని తెలియజేశారు.

## రోగుల సహాయకులకు అన్నదానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపూర్ ఫర్నిచర్ యజమాని ఉమా శంకర్ జన్మదినం పురస్కరించుకుని జిల్లా సర్వజన ఆస్పత్రిలో రోగుల సహాయకులకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు సోమవారం అన్నదానం నిర్వహించారు. పేదలకు ఒకపూటైనా ఆకలి తీర్చాలని సేవా దృక్పథంతో అన్నదానం నిర్వహించినట్లు సన్నిహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావ్య, నిఖిల్, ప్రవీణ్, సంజీవ రాయుడు, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు





## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన విజిలెన్స్ అధికారులు

కదిరి, మేజర్ న్యూస్ : తలుపుల, నంబుల పూలకుంట మండల కేంద్రాలలో సోమవారం విజిలెన్స్ అధికారుల తో కలిసి వ్యవసాయ శాఖ కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ ఎరువులు, పురుగు మందుల దుకాణాలకు ఆకస్మిక చేపట్టారు. ఇందులో భాగంగా తలుపులలో 98.687 మెట్రిక్ టన్ను లకు గాను 32 లక్షల 25వేల655 విలువ గల ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అదే విధంగా నంబులపూలకుంట మండలం లో 6.65 మెట్రిక్ టన్నుల ఎరువులు 5,52,450 విలువ గల ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అదేవిధంగా ఎరువుల షాప్ లో పురుగు మందుల షాపులు విత్తనపు షాపులు అందరూ తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండి గోడకు పెట్టాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. అదేవిధంగా బిల్ బుక్కులు కూడా రైతులకు ఏదైతే కొంటారు ఎరువులు గాని పురుగులుగాని విత్తనాలు గాని వాటిని రైతులు కొన్నప్పుడు వాళ్లకు తగిన రసీదు తీసుకోవాలని సూచించారు. వీటన్నింటిలో ఏది కూడా లేని ఎడల ఇన్స్పెక్షన్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎం. శివన్న , సిఐ విజిలెన్స్ శివకుమార్, ఏడిఏ సనావుల్లా , వ్యవసాయ అధికారులు బి.శ్రీహరి నాయక్, లోకేశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురం నుండి రామేశ్వరంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### యాత్రికులు సద్వినియోగం చేసుకోండి - డిపో మేనేజర్ శ్రీకాంత్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం డిపో నుండి రామేశ్వరం యాత్రకు వెళ్ళు బస్సును డిపో మేనేజర్ శ్రీకాంత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూపూర్ నుండి బయలుదేరి కాణిపాకం వేలూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, శ్రీరంగం, మధురై, రామేశ్వరం ఆరు పుణ్యక్షేత్రాలు దర్శించుటకు ఆర్టీసీ వారు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభించడం జరిగిందన్నారు. రామేశ్వరం వెళ్ళదలుచుకున్నవారు ఈ 9440834715 నెంబర్ ను సంప్రదించి టికెట్ పొందగలరనీ తెలిపారు. అదే విధంగా జూలై నెల 27వ తేదీన మరియు ఆగస్టు 9వ తేదీన హిందూపూర్ నుండి రామేశ్వరం నకు ప్రత్యేక బస్సులు జూలై 27వ తేదీ మరియు ఆగస్టు 9వ తేదీ ప్రత్యేక బస్సులు నడపబడును ఈ అవకాశం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హయ్యర్ పింఛన్ రాని వారికి సిసిఎస్ సంస్థలో డిపాజిట్లు ఉత్తమం



కదిరి, మేజర్ న్యూస్: ప్రావిడెంట్ ఫండ్ నుంచి హయ్యర్ పింఛన్ కై డిమాండు నోటిసులు రాని వారికి వచ్చి సరియైన సమయంలో స్పందించని ఆర్టీసీ ఉద్యోగులకు క్రెడిట్ కోపరేటివ్ సోసైటి లో భద్రతా పథకం లో చేరడం ము ఉత్తమమైనదని, భద్రతతో కూడుకున్నదని సిసిఎస్ మాజీ డెలిగేట్ హరిమోహన్ తెలిపారు. సోమవారం హయ్యర్ ఫించన్ రాని కుటాగుళ్ళ రామచంద్ర సిసిఎస్ నందు రూ.15 లక్షల డిపాజిట్టు చేసి, భద్రతా పథకం లో చేరగా.ఈ మేరకు అంగీకారము అందు కొన్నారు. రామచంద్ర కు పదవీ విరమణ తదుపరి రూ.30 వేల రూపాయల నెలసరి ఆదాయం పొందుతాడని హరి మోహన్ తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ లో ఇచ్చేది 8.25 వడ్డీ, అదే సిసిఎస్ లో జమ చేస్తే.9.5 సరాసరి వడ్డీ పొందవచ్చిని తెలిపారు. కావున త్వరలో పదవీ విరమణ చేయుచున్న ఆర్టీసీ ఉద్యోగులు హయ్యర్ ఫించన్ రాలేదని నిరాశకు గురికా కుండా, క్రెడిట్ కోపరేటివ్ సోసైటి లోని ఉద్యోగుల భద్రతా పథకం లో చేరాలని కోరారు.

## నాల్గవ బ్యాచ్‌కు శిక్షణ కార్యక్రమం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 9 నుంచి 16వ తేదీ వరకు కదిరి డివిజన్ పరిధిలోని బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అందు లో భాగంగా సోమవారం కదిరి ఆర్ డి ఓ వి ఎస్ శర్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నాలుగో బ్యాచ్ కు కొనసాగించారు. బ్యాచ్ సభ్యులకు 161 కదిరి నియోజకవర్గం లోని బిఎల్వో లు ఇంటింటా సర్వే లో నడవడిక ఓటరు జాబితా, నూతన ఓటర్లు నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీకృష్ణ, డిప్యూటీ తహ సీల్దార్ ఈశ్వర్ ప్రసాద్, రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 17న హెచ్ఎల్సీకి నీటి విడుదల

### - అధికారులతో ప్రభుత్వ విప్ కాలవ సమీక్ష

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : తుంగభద్ర ప్రాజెక్టు నుండి ఈ నెల 17న తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని విడుదల చేసేలా తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ పెట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. హెచ్ ఎల్ సి లోకలైజేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సోమవారం అనంతపురంలోని తన స్వగృహంలో సమీక్షించారు. ముఖ్యంగా 35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కాలువ మరమ్మతు పనులు, నీటి విడుదల అంశాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. మొదట్లో 500 క్యూసెక్కులతో ప్రారంభించి క్రమంగా పెంచుతూ వెళ్లాలన్నారు. ఆంధ్రా సరిహద్దుకు 18న తేదీ చేరుతాయని, ఈలోగా నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా కాలువను సంసిద్ధం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది అత్యవసర మరమ్మతు పనులకు రూ.35కోట్లు మంజూరు చేయించామన్నారు. కాలువ బలహీనగా ఉన్న ప్రాంతాల్లో బెడ్, సైడ్ లైనింగ్, శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలు, అండర్ టర్నల్ ప్రాంతాల్లో కొత్త స్ట్రక్చర్స్ పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టడం జరిగిందన్నారు. ఆయకట్టు సాగుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, రేయింబవళ్లు కష్టపడి సకాలంలో అన్ని పనులు పూర్తి చేయించారన్నారు. పరివాహక ప్రాంతంలో ప్రస్తుత ఏడాది వర్షాలు



ముందే వర్షాలు కురవడంతో తుంగభద్ర ప్రాజెక్టు త్వరగా నిండిందన్నారు. సాధారణంగా గత పదేళ్లలో జూలై నాల్గవ వారం, ఆ తరువాత నీటిని తీసుకోగా ప్రస్తుత ఏడాది వారం రోజుల ముందే తీసుకునే వెసులుబాటు లభించిందన్నారు. ఈనెల 17న ప్రాజెక్ట్ వద్ద ఆంధ్రా వాటా నీటిని విడుదల చేస్తే 18న ఆంధ్రా సరిహద్దుకు వస్తాయని తెలిపారు. ఈలోగా అడ్డంగా ఉన్న మట్టి కుప్పలు, ఇతరత్ర అవాంతరాలన్నింటినీ పూర్తిగా తొలగించి శుభ్రం చేయాలన్నారు. నీటి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాలవ ఆదేశించారు. సమీక్షలో లోకలైజేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థసారథి, డిఈ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సోలార్ పార్క్ ఏర్పాటుపై రైతులకు అవగాహన

### - ప్రతిరైతుకు ఏడాదికి రూ.31వేలు ఆదాయం - ఒప్పందం గడువు ముగిసేనాటికి ఎకరాకు రూ.65వేల ఆదాయం

### - అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఏర్పాటు ఏర్పాటు కానున్న 2వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు నియోజకవర్గ అభివృద్ధికి తొలి అడుగు అని స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. మండల పరిధిలోని బుల్లసముద్రం సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద సోమవారం రైతులకు సోలార్ ప్రాజెక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు., ఇండోసోల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పార్క్ విధి విధానాలు అదేవిధంగా ఈ ప్రాజెక్టు వలన రైతులకు, రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు మడకశిర పర్యటనలో ఇచ్చిన ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు.. ఆర్థికంగా వెనుకబడిన మన ప్రాంతాన్ని అన్నివిధాలా ముందుకు తీసుకొచ్చేందుకు, మడకశిర నియోజకవర్గ ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరిచి ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచిస్తున్నారని వివరించారు. సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన ఒక్కో రైతుకు ఎకరానికి ఏడాదికి ఎలాంటి పెట్టుబడి లేకుండా రూ.31వేలు



ఆదాయం వస్తుందని అదేవిధంగా ప్రతి రెండేళ్లకు అదనంగా 5శాతం రాయితీ లభిస్తుందన్నారు., దీంతో ఒక్కో ఎకరాకు రూ.1,500 అదనంగా రైతుకు ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు.. ఒక్కోక్క రైతుకు ఏడాదికి రూ.65వేలు ఆదాయం అందుతుందని ఎమ్మెల్యే వివరించారు. సోలార్ ప్రాజెక్టు తో నియోజకవర్గంలోని వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించడంతో వారి ఆర్థిక స్థితి పెరగడంతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రైతుల వారి భూములకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టీడీపీ మండల కన్వీనర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నైపుణ్య కోర్సు పోస్టర్ల ఆవిష్కరణ



కదిరి, మేజర్ న్యూస్:తెలుగు ఉమ్మడి రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన కృష్ణ ప్రదీప్ ఐఏఎస్ అకాడమీ నైపుణ్య కోర్స్ పోస్టర్ను సోమవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, కదిరి వాల్మీకి విద్యాసంస్థల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు, జాహ్నవి స్కూల్ భాష, కదిరి డివిజన్ అధ్యక్షులు, షిరిడి సాయి స్కూల్ అధినేత సురేష్ బాబు తదితరులు ఆవిష్కరించారు. అకాడమీ డైరెక్టర్ డాక్టర్ భవాని శంకర్ కదిరి పట్టణంలో వాల్మీకి స్కూల్ నందు నైపుణ్య కోర్స్ వివరాలు, ఎన్సీఈఆర్టీ సిలబస్, 8,9,10వ తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సిఆర్ఓ కోటిరెడ్డి రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యానికేతన్ స్కూల్ కుమార్, సంధ్య స్కూల్ శీనా, వాల్మీకి మహర్షి స్కూల్ గంగరాజు, శారద స్కూల్ సోము, వివేకానంద స్కూల్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హాకీ టీంకి కదిరి బాలిక ఎంపిక

కదిరి, మేజర్ న్యూస్: హర్యానా లోని హీసర్ నందు జరిగిన ఆల్ ఇండియా ఐపీఎస్సీ బాలికల అండర్ 17 ప్రీ నెహ్రూ కప్ నందు కదిరి పట్టణ చిన్న పిల్లల వైద్యం నిపుణు లైన డాక్టర్ సి వి మదన్ కుమార్ కుమార్తె సి. వి .లక్షిత కిట్టూరు లోని రాణి చెన్నమ్మ సైనిక్ స్కూల్ తరపున పాల్గొనడం జరిగింది. ఈ కప్ నందు రాణి చెన్నమ్మ సైనిక్ స్కూల్ మూడో స్థానం పొందింది.. ఈ కప్ లో ఉత్తమ గోల్ కీపర్ గా లక్షిత కప్ గెలుచుకున్నది, ఉత్తమ ప్రతిభ ఆధారంగా లక్ష్యతను నేషనల్ హాకీ అండర్ 16 టీం నందు ఎంపిక చేసుకున్నారని, చెన్నమ్మ సైనిక్ స్కూల్ కోచ్ జయలక్ష్మి తెలియజేశారు. కదిరి బాలిక నేషనల్ టీం లో సెలెక్ట్ కావడం చాలా సంతోషకరమని కుటుంబ సభ్యులు, కదిరి వాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.






## కెంకెరలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామం నందు ఎస్సీ కాలనీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల పాల్యం తిప్పేస్వామి, శివన్న, భరత్, పాండురంగప్ప, భూత్ ఇంచార్జ్ మంజునాథ్, కార్య నిర్వహణ కార్యదర్శి నారాయణ, శేఖర్ ఆధ్వర్యంలో వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వికె పార్వతమ్మ మృతి తీరని లోటు
## - నివాళులర్పించిన సిపిఎం నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమర యోధులు వి కె ఆదినారాయణ రెడ్డి సతీమణి వి కె పార్వతమ్మ ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఓబులు సోమవారం వికె పార్వతమ్మ భౌతిక కాయం పై పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేశారన్నారు. మహిళా ఉద్యమ పోరాటాల్లో పనిచేసారు. అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అండగా ఉన్నారు. భర్తకు తోడుగా ఉంటూ కార్యకర్తలను, నాయకులను కమ్యూనిస్టు ఉద్యమం లో పాల్గొనేటట్లు ప్రోత్సహించేవారన్నారు. వంద సంవత్సరాలకు పైగా జీవించి కమ్యూనిస్టు విలువల కోసం పని చేసారు. కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక పాల్గొన్నారు.

## వైసీపీ కార్యక్రమానికి పోలీసుల అనుమతి నిరాకరణ

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అదే రోజున రెండు పార్టీలు భారీగా సభలు నిర్వహిస్తే లిశాంతి భద్రతలకు ఆటంకం కలగవచ్చని భావించిన పోలీసులులి, వైసీపీ జిల్లా అధ్యక్షులకు కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నోటీసులు జారీ. నిర్వహించే కార్యక్రమానికి దగ్గరలో రేపు ప్రభుత్వ కార్యక్రమము నకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొననుండటంతో భారీ జనసమ్మేళనం ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని లిపోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి
## - ఈఓఆర్ డి ఆనంద్ కుమార్



రాప్తాడు మేజర్ న్యూస్ : గ్రామాల వీధుల్లో, ఇంటి పరిసరాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ గ్రామ ప్రజలకు సూచించారు . సోమవారం మండల కేంద్రంలో పారిశుద్ధ కార్మికులు ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని పారిశుద్ధ కార్మికులకు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందించాలని సంపూర్ణ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మురుగు కాలువలు పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రవి , పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి
## - ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ డిమాండ్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు వెంటనే రూ.3 వేల భృతిని ప్రకటించి ఆదుకోవాలని ఏఐఓఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ %-%"ప్రభుత్వం ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ప్రతి నిరుద్యోగ యువతికి నెలకు రూ.3,000 భృతిని వెంటనే చెల్లించాలన్నారు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాలన్నారు. అమరావతిని జీవితాధార కేంద్రంగా అభివృద్ధి చేసి, 26 జిల్లాల యువతకు నూతన అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం మళ్లీ యువతను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. హామీల అమలుపై ప్రభుత్వ స్పందన లేకపోతే, ఏ.ఐ.వై.ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు భగ్గుమంటాయన్నారు. అవసరమైతే అసెంబ్లీ ముట్టడికి కూడా ఏ.ఐ.వై.ఎఫ్ సిద్ధమే" అని హెచ్చరించారు. అనంతరం రెవిన్యూ భవన్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయ్, దేవేంద్ర, శ్రీనాథ్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శులు ఆనంద్, రాంబాబు, లిఖిల్,ముజీర్, కన్నా, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో 2007 నుంచి ఏజెన్సీల నిర్వహణలో కుక్, కమాటి, వాచ్మెన్ గా పనిచేస్తూ విధుల నుంచి తొలగించిన వారిని, మరలా అనేకమందిని వీధుల్లోకి తీసుకున్నారని, ప్రస్తుతం 16 మంది ఇంకా పెండింగ్లో ఉన్నారని, వారిని కూడా వీధిలోకి తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం, మినిమం టైం స్కేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటకొండ కిష్టప్ప, రాష్ట్ర కన్వీనర్ రవీంద్ర, జిల్లా అధ్యక్షులు తిప్పయ్య, మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏం ఆంబ్రోస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందిస్తూ తొలగించిన కార్మికులను తీసుకొని న్యాయం చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. కలెక్టర్ సానుకూల స్పందన పై సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు వారికి గవర్నర్ పదవి కేటాయించడంపై హర్షం



శింగనమల,మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నాయకులు అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమించడంపై శింగనమల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా టిడిపి నాయకులు సీ.వెంకటేష్, మాసుల చంద్రమోహన్ ,గోగుల నాగభూషణ,జడేజా,బోయ నరేష్,బోయ విజయ్ మాట్లాడుతూ మచ్చలేని మహానాయకుడు అందులో తెలుగు వారి ముద్దుబిడ్డ అశోక్ గజపతిరాజు అని ఆయనను గోవా గవర్నర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలకు, తెలుగువారికి దక్కిన గౌరవంగా వారు అభివర్ణించారు. గోవా అభివృద్ధికి అశోక్ గజపతిరాజు అనుభవం మార్గదర్శకం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.